KR TV
# మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...

WE ARE HIRING!
+91 928 104 1008
Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :146 | శనివారం 26 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# 'ఆపరేషన్ కర్రెగుట్ట' ఆపండి..
# చర్చలకు రండి


2 లో

తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కరెగుట్టల వద్ద జరుగుతున్న ఆపరేషన్ కగార్‌పై వెంటనే ఆపేయాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేష్ పేరుతో ప్రెస్‌నోట్ విడుదల అయ్యింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని లేఖలో మావోలు వినతి చేశారు. తెలంగాణ సరిహద్దులో కొనసాగుతున్న సైనిక ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని మావోయిస్టులు కోరారు. కాగా.. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం ఆపరేషన్ కొనసాగుతోంది. గతంలో కూడా రెండు రెండు, మూడు సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. శాంతి చర్చలకు అవకాశం ఇవ్వాలని ఆపరేషన్స్‌ను వెంటనే నిలిపివేయాలని లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని, శాంతి చర్చలకు ముందుకు రావాలని వినతి చేస్తూ మావోయిస్టు పార్టీ ఓ లేఖను విడుదల చేసింది. మావోయిస్టు బస్తర్ ఇన్‌చార్జ్ రూపేష్ పేరుతోనే ఈ ప్రకటన విడుదలైంది. అయితే ఈ లేఖపై పోలీసుల నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా శాంతి చర్చలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం తెలంగాణ సరిహద్దులో ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఎండ ఎక్కువగా ఉండటంతో ఆపరేషన్ కగార్ ఇబ్బంది ఏర్పడింది. దాదాపు 30 నుంచి 40 మంది జవాన్లు డిహైడ్రేట్ అయి స్థానిక ఆస్పత్రులకు తరలించారు. మరి మావోయిస్టు పార్టీ కోరిన విధంగా శాంతి చర్చలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వస్తాయా లేదా అనేది చూడాల్సి ఉంది.

## తెలంగాణ అభివృద్ధిపై భారత్ సమ్మిట్ లో ప్రశంసలు
### ఉప ముఖ్యమంత్రి భట్టి


2 లో


హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చారిత్రాత్మకంగా అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలకు చెందిన ప్రతినిధులు, కార్పొరేట్ దిగ్గజాలు, విదేశీ ప్రభుత్వ ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో భాగంగా హాజరయ్యారు. శుక్రవారం జరగాల్సిన కొన్ని కార్యక్రమాలు ఉగ్రదాడిపై సంతాపం నేపథ్యంగా శనివారానికి వాయిదా వేయబడ్డాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం గెలుపు


2 లో

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ విజయం అందుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్‌ఉల్ హాసన్‌కు 63 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావుకు కేవలం 25 ఓట్లు వచ్చాయి. దీంతో, ఎంఐఎం అభ్యర్థి 38 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలుపొందారు.

## హైకోర్టులో
### కేటీఆర్ క్వాష్ పిటిషన్...
2 లో
ప్రభుత్వానికి,
తీన్మార్ మల్లన్నకు నోటీసులు



## వక్ఫ్ సవరణ బిల్లుపై పిల్..
## హైకోర్ట్ సంచలన నిర్ణయం
2 లో

వక్ఫ్ సవరణ చట్టం పై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అయితే ఈ పిటిషన్ పై హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది.

## మంత్రి ఉత్తమ్ చెప్పేది ఒకటైతే జరిగేది ఇంకొకటి..
### హరీష్ రావు


2 లో

మంత్రి ఉత్తమ్ చెప్పేది ఒకటైతే జరుగుతున్నది ఇంకొకటి అని, ఇది రైతు కంటక ప్రభుత్వం అని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు కామెంట్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై హాట్ కామెంట్స్ చేశారు. వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు.

అలాగే ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని, క్వింటాల్‌కి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2,000, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని అన్నారు.

# టీ కాంగ్రెస్ లో మళ్లీ మొదటికేనా ?
### ఉత్కంఠ రేపుతున్న మంత్రివర్గ విస్తరణ టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు


2 లో

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఉత్కంఠ రేపుతున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి 15 నెలలు దాటుతున్నా ఇంకా పూర్తి స్థాయి కేబినెట్ భర్తీ కొలిక్కి రావడం లేదు. గత నెలలో మంత్రివర్గ విస్తరణ దాదాపుగా ఖాయమైపోయిందని, కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారానికి ముహూర్తం సైతం ఖరారైనట్లు వార్తలు వచ్చినా చివరి నిమిషంలో అధిష్టానం బ్రేకులు వేసింది. దీంతో ఆశావహుల్లో ఉత్కంఠ, పార్టీ శ్రేణుల్లో నిరాశ కంటిన్యూ అవుతూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మంత్రి వర్గ విస్తరణపై కీలక వ్యాఖ్యలు చేశారు.

## కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ.. మాజీమంత్రి ఎద్దేవా


2 లో

కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అని మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత పేర్ని నాని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న అప్పుల గురించి మాట్లాడుతూ.. కూటమి పార్టీల అధినేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నాని.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ , కేంద్ర ప్రభుత్వం వత్తాసుతో ప్రధాని మోడీ అండదండలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు నేరుగా లక్షా 3వేల కోట్ల అప్పు చేసిందని మండిపడ్డారు.

## కేసీఆర్‌ను దెబ్బ తీసేందుకు ఈ రిపోర్ట్ ఇచ్చారు


2 లో

రజతోత్సవ సభకు భారీ స్పందన..
కాంగ్రెస్‌కు ప్రజల నిరసనగా భావన
కాళేశ్వరం పై ఎన్డీఎస్‌ఏ రిపోర్ట్ నిరాధారమైనదే
శునకానందం కోసమే ఆ నివేదిక : జగదీష్ రెడ్డి

## ప్రధాని మోడీతో సీఎం చంద్రబాబు సమావేశం..
### కీలక అంశాలపై చర్చ!


2 లో

● మే 2న అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం.. ● ప్రధాని మోడీని ఆహ్వానించిన సీఎం చంద్రబాబు.. ● అమరావతి నిర్మాణానికి తోడ్పాటు అందించాలని ప్రధానికి చంద్రబాబు విజ్ఞప్తి.

## ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించాలి..
### మాజీ మంత్రి తలసాని కీలక వ్యాఖ్యలు
2 లో


# లా అండ్ ఆర్డర్‌లో రాజీ పడేది లేదు

అసాంఘిక కార్యక్రమాలు చేస్తే యాక్షన్ తీసుకుంటాం..
పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటాం: డిప్యూటీ సీఎం పవన్..
100 కోట్లతో అభివృద్ధి పనులు


2 లో

శాంతి భద్రతల పర్యవేక్షణలో రాజీ పడే ఉద్దేశమే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈరోజు పిఠాపురం నియోజకవర్గంలో 100 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. పిఠాపురం పట్టణంలో 30 గదులతో కూడిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత పిఠాపురం మండలం చేబ్రోలు గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం, శ్రీ సీతారామస్వామి ఆలయంలో రథసాల నిర్మాణం, ఆలయ కాలక్షేపమండపం, నూతన ఆలయ ప్రాకార మండపాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా ఉప్పాడ, కొత్తపల్లి మండలంలో వివిధ దేవాలయాలకు శంకుస్థాపనలు చేశారు. రైతులకు పనిముట్ల తో పాటు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు 100 కోట్లతో నియోజకవర్గంలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మీడియా వివరించారు.

## నేటిమాట
"దేశాన్ని ప్రేమించాలి అంటే అది పాటలో కాదు, ప్రవర్తనలో ఉండాలి."



- పింగళి వెంకయ్య

## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ



భారతీయులంతా ఐక్యంగా ఉండటం చాలా అవసరమని, తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, ఈ దాడికి ప్రతిగా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని ఆయన స్పష్టంచేశారు. ఇవాళ శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో, సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం ఉగ్రదాడి బాధితులను కలిసి మాట్లాడారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



## లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడేది లేదు .

శాంతి భద్రతల పర్యవేక్షణలో రాజీ పడే ఉద్దేశమే లేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈరోజు పిఠాపురం నియోజకవర్గంలో 100 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. పిఠాపురం పట్టణంలో 30 గదులతో కూడిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత పిఠాపురం మండలం చేబ్రోలు గ్రామంలో టిటిడి కళ్యాణ మండపం, శ్రీ సీతారామస్వామి ఆలయంలో రథసాల నిర్మాణం, ఆలయ కాలక్షేపమండపం, నూతన ఆలయ ప్రాకార మండపాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా ఉప్పాడ, కొత్తపల్లి మండలంలో వివిధ దేవాలయాలకు శంకుస్థాపనలు చేశారు. రైతులకు పనిముట్ల తో పాటు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు 100 కోట్లతో నియోజకవర్గంలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మీడియా వివరించారు.

ప్రధాని మోదీ సహకారంతో ఏడాదిలోపే పిఠాపురం నియోజకవర్గంలో 100 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటున్నట్లు తెలిపారు. పిఠాపురంలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదని గతంలో మీరు ఆరోపించారు... ఇప్పుడు ఎలా ఉందనుకుంటున్నారు అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. లా అండ్ ఆర్డర్ పరిరక్షణలో మేము కాంప్రమైజ్ అయ్యే వ్యక్తులను కాదన్నారు. క్రిమినల్ యాక్టివిటీస్ చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఐజి స్థాయి నుంచి కానిస్టేబుల్ వరకు క్లియర్ గా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అందరం కలిసి పనిచేస్తున్నామని మరోసారి తెలిపారు.

## హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్...
### ప్రభుత్వానికి, తీన్మార్ మల్లన్నకు నోటీసులు

తన పై నమోదైన కేసులు కొట్టివేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై శుక్రవారం హైకోర్టు లో విచారణ జరిగింది. ఈ వ్యవహారంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు ప్రభుత్వానికి కౌంటర్ దాఖాలు చేయాలని హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ జూన్ 13 వతేదికి వాయిదా వేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనను ఓడించేందుకు ఫేక్ వీడియోలు వైరల్ చేశారని పేర్కొంటూ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు గతేడాది మే నెలలో కేటీఆర్ పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని సైతం నిందితులుగా పేర్కోన్నారు. కేసు కొట్టేయాలని కోరుతూ కేటీఆర్, జగదీశ్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. ప్రతివాదులకు కోర్ట్ నోటీసులు జారీ చేసింది.

## తెలంగాణ అభివృద్ధిపై భారత్ సమ్మిట్ లో ప్రశంసలు
## ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చారిత్రాత్మకంగా అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలకు చెందిన ప్రతినిధులు, కార్పొరేట్ దిగ్గజాలు, విదేశీ ప్రభుత్వ ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో భాగంగా హాజరయ్యారు. శుక్రవారం జరగాల్సిన కొన్ని కార్యక్రమాలు ఉగ్రదాడిపై సంతాపం నేపథ్యంగా శనివారానికి వాయిదా వేయబడ్డాయి.

ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క, ఈ సమ్మిట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. అహింస, సత్యం, సామాజిక న్యాయం వంటి కాంగ్రెస్ ఆవిర్భావ సిద్ధాంతాల ఆధారంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

అలాగే వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల గురించి సమగ్రంగా వివరించామని చెప్పారు. తెలంగాణలో నడుస్తున్న ప్రగతిశీల విధానాలపై అంతర్జాతీయ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారని, ఇది రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.

ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణను సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి మోడల్‌గా ప్రపంచానికి పరిచయం చేయగలమని భట్టి అభిప్రాయపడ్డారు.

## ఉగ్రదాడిపై ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకైనా
## మద్దతిస్తాం : రాహుల్‌గాంధీ

భారతీయులంతా ఐక్యంగా ఉండటం చాలా అవసరమని, తద్వారా ఉగ్ర చర్యలను, వారి లక్ష్యాలను దీటుగా ఎదుర్కోవచ్చని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ని విపక్షాలన్నీ ముక్తకంఠంతో ఖండించాయని, ఈ దాడికి ప్రతిగా ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా తాము మద్దతిస్తామని ఆయన స్పష్టంచేశారు. ఇవాళ శ్రీనగర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ.. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో, సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం ఉగ్రదాడి బాధితులను కలిసి మాట్లాడారు.

సమాజాన్ని ముక్కలు చేయడం, సోదరుల మధ్య తగాదాలు సృష్టించడమే ఉగ్రవాదుల పని అని రాహుల్‌గాంధీ అన్నారు. భారతీయులంతా ఐక్యంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని చెప్పారు. కశ్మీర్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిపై కొందరు దాడులు చేయడం అత్యంత బాధాకరమని, మనందరం ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. తాను లెఫ్టినెంట్ గవర్నర్‌తో, ముఖ్యమంత్రితో భేటీ అయ్యానని, దాడి గురించి వారు వివరించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారిద్దరికీ తాను హామీ ఇచ్చానని తెలిపారు.

# ఉగ్రవాదుల వెన్నులో వణుకు పుట్టించాలి..
## మాజీ మంత్రి తలసాని కీలక వ్యాఖ్యలు

దేశ చరిత్రలో నిలిచే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ఉంటుందని



మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 వేల మంది బహిరంగ సభకు తరలిస్తున్నట్లు తెలిపారు. సభ తర్వాత రాజకీయ ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. స్వయంపాలన కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందని.. దేశంలో ఉన్న రాజకీయ పార్టీలను ఒప్పించి కేసీఆర్ తెలంగాణ సాధించారని చెప్పారు.

కేసీఆర్ ఆమరణ దీక్షతోనే చిదంబరం ప్రకటన వచ్చిందని తెలిపారు. సీఎం అయ్యాక ఎవరూ ఊహించని రీతిలో కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. త్వరలో బీఆర్ఎస్ మెంబర్‌షిప్ కార్యక్రమం, కమిటీల నియామకం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదుల దాడిని సీరియస్‌గా తీసుకోవాలని.. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశం గురించి ఆలోచించాలంటే ఉగ్రవాదులు భయపడాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం గెలుపు

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ విజయం అందుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్‌ఉల్ హసన్‌కు 63 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి గౌతమ్ రావుకు కేవలం 25 ఓట్లు వచ్చాయి. దీంతో, ఎంఐఎం అభ్యర్థి 38 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలుపొందారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకున్న 25 ఓట్లు మాత్రమే పొందిన బీజేపీ అభ్యర్థికి వచ్చాయి. ఇక, ఎంఐఎంకి చెందిన 49, కాంగ్రెస్‌కి చెందిన 14 ఓట్లు కలిపి 63 ఓట్లు ఎంఐఎం అభ్యర్థికి వచ్చాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటింగ్‌పై బీజేపీ ఆశలు పెట్టుకున్నప్పటికీ ఎవరూ ఓటు వేయలేదు. దీంతో, ఓటమి ఎదురైంది.

ఇక, హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం 112 ఓట్లకు గాను పోలైన 88 ఓట్లు. స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో 66 మంది కార్పొరేటర్లు, 22 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియా సభ్యులు పోలింగ్ లో పాల్గొన్నారు. కాగా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. బీజేపీ మాత్రం క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకునప్పటికీ అలాంటి ఏమీ జరగకపోవడంతో ఓటమిని చవిచూసింది.

మరోవైపు, ఎన్నికల ఫలితాలపై బీజేపీ అభ్యర్థి గౌతమ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్పొరేటర్లను ఓటు వేయకుండా అడ్డుకున్న బీఆర్ఎస్‌ను ఎలక్షన్ కమిషన్ ఎందుకు రద్దు చేయవద్దు అని నేను ప్రశ్నిస్తున్నాను. ఓట్లు వేయవద్దని అని చెప్తారు.. మరి మీరు ఏ విధంగా ఓట్లు అడుగుతారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంకు సహకరించింది. ఎంఐఎం చెప్పు చేతుల్లో కాంగ్రెస్ పని చేస్తుంది. ఈ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒక్కటే అనేది అర్థమవుతుంది. హైదరాబాద్, తెలంగాణ ప్రజలు ఈ అంశాన్ని అర్థం చేసుకోవాలి.

ఎన్నికల్లో సహకరించిన బీజేపీ నాయకత్వానికి, అందరికీ ధన్యవాదాలు. నాకు ఓటేసిన కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులకు కృతజ్ఞతలు. బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. వారు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్న వారిని ఓటింగ్‌కు రానివ్వకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. సంఖ్య పరంగా మేము ఓడినా.. నైతికంగా నేను గెలిచాను. ఎంఐఎంకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తొత్తులుగా మారాయి. ఎంఐఎంకు కాంగ్రెస్ డైరెక్ట్‌గా మద్దతు ఇస్తే.. బీఆర్ఎస్ ఓటింగ్‌కు రాకుండా దోహదపడింది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

ఇదిలా ఉండగా.. కౌంటింగ్ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ఆఫీసు వద్ద భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసు బలగాలు జీహెచ్‌ఎంసీ వద్ద మోహరించాయి.

## ప్రధాని మోడీతో సీఎం చంద్రబాబు సమావేశం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖుస్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖుస్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటును అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

# టీ కాంగ్రెస్ లో మళ్లీ మొదటికేనా ?

మొదటి పేజీ తరువాయి

ఇవాళ హైదరాబాద్ లో జరుగుతున్న భారత్ సమ్మిట్ నేపథ్యంలో ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్ మే లో పీసీసీ కమిటీ నియామకం జరగబోతున్నదని చెప్పారు. పదవుల భర్తీలో అనేక సమీకరణాలు ఉన్నాయని వాటన్నింటిని బేరీజు వేసుకుని భర్తీ చేయబోతున్నామని చెప్పారు. కేబినెట్ విస్తరణపై చర్చలు జరుగుతున్నాయని ఈ అంశం ఏఐఈసీ, ముఖ్యమంత్రి పరిధిలో ఉన్న అంశం అన్నారు. మంత్రి వర్గంలో ఆరు ఖాళీలు ఉంటే ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని కొంత జఠిలంగా ఉందని అందుకే జాప్యం జరుగుతుందన్నారు. కులగణనకు అనుగుణంగానే మంత్రివర్గ విస్తరణ జరగాలని పీసీసీ చీఫ్ గా ఆశిస్తున్నానని ఇదే సమయంలో అనేక సమీకరణాలు ఇక్కడ ముడిపడి ఉన్నాయని చెప్పారు.

కాంగ్రెస్ లో నెలకొన్న తాజా పరిణామాల నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో ఉంటుందా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. తమకు మంత్రి వర్గంలోకి తీసుకోవాల్సిందేనని పలు జిల్లాకు చెందిన నేతలు బహిరంగ కామెంట్స్ చేయడం, మరికొంత మంది నేరుగా అధిష్టానం వద్దకే వెళ్లి రిక్వెస్టులు పెట్టుకోవడంతో అధిష్టానం సైతం ఎటు తేల్చలేని పరిస్థితి ఉందనే టాక్ వినిపించింది. దీంతో కొంతకాలంపాటు ఈ అంశాన్ని వాయిదా వేయడమే మంచిదనే అభిప్రాయానికి పార్టీ పెద్దలు రాగా మరో వైపు ఆశావాహులు మాత్రం తమ ప్రయత్నాలు కంటిన్యూ చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ ను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భేటీ కావడం ఆసక్తిని రేపింది. ఓ వైపు నేతల ఆశల పల్లకి మరో వైపు అధిష్టానం వాయిదాల పద్దతితో మొత్తంగా మంత్రివర్గ విస్తరణ ఇప్పట్లో జరిగేనా అనే అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

# కేసీఆర్‌ను దెబ్బ తీసేందుకు ఈ రిపోర్ట్ ఇచ్చారు

కేంద్ర ప్రభుత్వాన్ని, ఎన్డీఎస్ఏ నివేదికను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆయన వరంగల్‌లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్ల గురించి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 27న జరగబోయే సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. మేము బీఆర్ఎస్ రజతోత్సవ సభగా ప్రకటించామని, కానీ ప్రజలు దీన్ని కాంగ్రెస్ పార్టీ పాలనపై వ్యతిరేకతగా చూస్తున్నారని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సభ పార్టీ సభ మాత్రమే కాదు, ప్రజల అసంతృప్తికి అద్దం పట్టే మహాసభగా మారిందని అభిప్రాయపడ్డారు. ఇంత ఆదరణ ఏ పార్టీ సభకూ దక్కలేదని, గతంలో మా సభలు ఎంతగా విజయం సాధించాయో అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పుడు ఆ రికార్డులను మేమే తిరగరాస్తున్నామని ఆయన వివరించారు.

జగదీష్ రెడ్డి ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డారు. కేసీఆర్‌ను దెబ్బ తీయడానికి కావాలనే ఈ నివేదికను రూపొందించారని ఆయన ఆరోపించారు. ఇది పూర్తిగా పని చేయని నివేదిక అని, శునకానందం, క్షణికానందం కోసం ఈ రిపోర్టును రూపొందించారని ధ్వజమెత్తారు. గుజరాత్‌లో నిర్మాణం పూర్తికాకముందే కూలిపోయిన నిర్మాణాల్లో 150 మంది మృతి చెందిన ఘటనను ఉదహరిస్తూ.. "అప్పుడు ఎన్డీఎస్ఏ ఎందుకు వెళ్లలేదు? కేవలం కాళేశ్వరం కోసమేనా ఈ సంస్థ పనిచేస్తుందా?" అని ప్రశ్నించారు. ఈ నివేదికను చెత్తబుట్టలో వేయడానికే పనికొస్తుందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, కాళేశ్వరం, సుందిళ్ల ప్రాజెక్టులపై వచ్చిన వ్యాఖ్యలన్నీ అర్థరహితమైనవని, కేంద్ర ప్రభుత్వ రాజకీయ దాడుల పాలిట ఈ నివేదిక మారిందని పేర్కొన్నారు.

## 'ఆపరేషన్ కర్రెగుట్ట ఆపండి.. చర్చలకు రండి'

మొదటి పేజీ తరువాయి

మావయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కర్రెగుట్టలు కొనసాగుతోంది. తెలంగాణ, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కర్రెగుట్టలో మావోయిస్టు టాప్ సుప్రీం కమాండర్ హిడ్మా టార్గెట్‌గా గత మూడు రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఈ కూంబింగ్‌లో మొత్తం 10 వేల మంది భద్రతా బలగాలు పాల్గొన్నాయి. కర్రెగుట్టల్లో హిడ్మా, తెలంగాణకు చెందిన దామోదర్‌తో పాటు మూడువేలకు పైగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ క్రమంలో గత మూడు రోజులుగా కర్రెగుట్టల్లో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. వైమానిక డ్రోన్ల సాయంతో మావోయిస్టులను తుదముట్టించేందుకు ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. అడుగడున ఉన్న ఐఈడీ బాంబులను డిస్పోజ్ చేస్తూ చాలా సాహసోపేతంగా ఆపరేషన్ కొనసాగుతోంది. కర్రెగుట్టల చుట్టూ వేలాది మంది భద్రతా బలగాలు చుట్టుముట్టడంతో వందల మంది మావోయిస్టుల చనిపోయే అవకాశం ఉందని పౌరహక్కు సంఘాలు ఆందోళనకు చేస్తున్నాయి. తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని పౌరహక్కు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## వక్ఫ్ సవరణ బిల్లుపై పిల్.. హైకోర్ట్ సంచలన నిర్ణయం

వక్ఫ్ సవరణ చట్టం పై తెలంగాణ హైకోర్టు లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అయితే ఈ పిటిషన్ పై హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును అమలు చేయకుండా ఆదేశాలు జారీ చేయాలంటూఆక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ పిల్ దాఖలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టంలో పలు సెక్షన్లను పిటిషన్ లో సవాల్ చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన హైకోర్ట్.. వక్ఫ్ సవరణ చట్టంపై ఇప్పటికే సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందని, సుప్రీంకోర్టులో తుది తీర్పు వచ్చాక దీనిని పరిశీలిస్తామని హైకోర్ట్ కీలక నిర్ణయం వెలువరించింది. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది.

## మంత్రి ఉత్తమ్ చెప్పేది ఒకటైతే జరిగేది ఇంకొకటి..
### హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకి అమ్ముకునే దుస్థితి నెలకొందని, గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించిందని తెలిపారు.

మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకి వదిలేసిందని, అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని, రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని, ఇది రైతు కంటక ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని, రైతు బంధుని వానకాలంలో ఎగగొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని, అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఇక నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగులు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్లో వేస్తున్నామని హైదరాబాద్‌లో చెప్తారని ఎద్దేవా చేశారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని, తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని అన్నారు. అటు అకాల వర్షాలు, ఇటు రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ తరపున ప్రభుత్వాన్ని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ.. మాజీమంత్రి ఎద్దేవా

కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ, బిజినెస్ తక్కువ అని మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత పేర్ని నాని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న అప్పుల గురించి మాట్లాడుతూ.. కూటమి పార్టీల అధినేతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నాని.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ , కేంద్ర ప్రభుత్వం వత్తాసుతో ప్రధాని మోడీ అండదండలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు నేరుగా లక్షా 3వేల కోట్ల అప్పు చేసిందని మండిపడ్డారు.

ఇదిగాక వివిధ కార్పొరేషన్ల ద్వారా రూ.44 వేల కోట్ల అప్పు తెచ్చారని, ఏడాది కూడా కాకుండానే లక్షా 47 వేల కోట్లకు పైనే అప్పు చేసి ఆశ్చర్యానికి గురి చేశారని విమర్శలు చేశారు. గత ప్రభుత్వంలో జగన్ చేసిన 3 లక్షల 33 వేల కోట్ల రూపాయల అప్పులో 2 లక్షల 90 వేల కోట్ల రూపాయలు ప్రజలకే ఖర్చు పెట్టామని, కరోనా సమయంలో 30 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని తెలిపారు.

అంతేగాక రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట కోసం 2 లక్షల ఉద్యోగాలను కల్పించామని, ఇప్పుడు వారికి జీతాలు కూడా పెరిగాయని అన్నారు. అలాగే జగన్ చేసిన అప్పులతో మూడు పోర్టుల నిర్మాణం ప్రారంభం, సచివాలయాలు, ఆర్బీకేలు, స్కూళ్ల అభివృద్ధి ఇలా అనేక రూపాల్లో కనిపిస్తున్నాయని వివరించారు. జగన్ తెచ్చిన అప్పు.. ఖర్చు చేసిన ప్రతి రూపాయికి లెక్క ఉందని, కానీ ఏడాది నిండకుండానే చంద్రబాబు, పవన్, మోడీలు కలిసి చేసిన అప్పు ఏం చేస్తున్నారో చెప్పడం లేదని, అసలు చేస్తున్న ఖర్చుకు లెక్క పత్రం లేదని నాని వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్ రైతులకు క్షమాపణ చెప్పాలి



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ నేతలకు కొద్దిగైన సిగ్గు ఉండాలి.. సిగ్గు పడాలి.. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు.. ఎన్డీఎస్ఏ నివేదిక చూసి సిగ్గు పడాలి వాళ్ళు.. మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్నా రికార్డు స్థాయిలో పంటలు పండాయి.. అబద్ధాలు తప్పులపై బతకాలి అనుకుంటుంది బీఆర్ఎస్.. అది కుదరదు..

నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారు.. ఎన్డీఎస్ఏ రేవంత్ రెడ్డో.. నేనో వేసింది కాదు.. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్డీఎస్ఏలో ఉన్నారు.. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్డీఎస్ఏవచ్చింది.. బిఆర్ఎస్ రైతులకు క్షమాపణ చెప్పాలి.. ఎన్డీఎస్ఏ రిపోర్ట్ పై అధ్యయనం చేస్తాం.. వచ్చే కేబినెట్ లో ఎన్డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటాం.. ఎవడి అయ్య జాగీరు అని కట్టారు.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# జిల్లాలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చేనేత పరిశ్రమ.కార్మికుల ఉపాధికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**-గంజి మురళీధర్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



మోత్కూర్ 25ఏప్రిల్(క్రాంతిన్యూస్): జిల్లాలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున చేనేత సమస్యలు పరిష్కరించాలని కోరుతూ,చేనేత మరియు జోలి శాఖ డెవలప్మెంట్ అఫిసర్ do రాజేశ్వర్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం గంజి మురళీధర్ మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికునితోపాటు అనుబంధ కార్మికులకు అనుమతించాలని, నూలు సబ్సిడీ క్రింద కార్మికునికి అనుబంధ కార్మికులకు నగదు బదిలీ ద్వారా ప్రతీ నెల 3000/ రూపాయలు వారి బ్యాంక్ ఖాతల్లో జమ చెయ్యాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫిని రెండు లక్షల వరకు చెయ్యాలని కోరారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, చేనేత పరిశ్రమ కార్మికుల ఉపాధికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. చేనేత రక్షణకు బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కోడి బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోడ ఆంజనేయులు, జెల్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి రూ.71,000 విరాళం



మోత్కూర్ 25ఏప్రిల్(క్రాంతి న్యూస్ )యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలోని కొండగడప( జటంగిబావి) నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి విగ్రహా దాతగా మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహరెడ్డి 71.వేల రూ. ఆర్థిక సాయాన్ని అందజేశారు తదంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, బి.ఆర్.ఎస్ మోత్కూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొండా సోమ్మల్లు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రాంపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ




మోత్కూర్ 25ఏప్రిల్ (క్రాంతి న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం లోని పానకబండ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఆదేశానుసారం. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో పనకబండ గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని,వ్యవస్థలని భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమానపరుస్తూ పరిపాలన చేస్తుంది ఈ సందర్భంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని, రాజ్యాంగం లోని ఆర్టికల్స్ వివరిస్తూ, గ్రామంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్నది జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం అని మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పనకబండ గ్రామ శాఖ అధ్యక్షలు బత్తిని ధర్మయ్య, సినియర్ నాయకులు, సుదగాని పాండు. బత్తిని పెద్ద గోపాల్, బత్తిని శేఖర్, ముక్కాముల సోమేశ్, లోతుకుంట గిరి, ఓర్సు శ్రీను, రాపోలు ఆంజయ్య, వడ్డేపల్లి జగన్, వడ్డేపల్లి మచ్చ గిరి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లల రక్షణపై అవగాహన

## పరకాల దళిత కాలనీలో అంబేద్కర్ సేవా సమితి చొరవ

పరకాల ఏప్రిల్ 25, (క్రాంతిన్యూస్ ): వేసవి సెలవుల్లో ఇంటికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా స్నేహితులతో బయటకు పోయి సరదాగా ఈత కోసం చెరువుల వద్దకు బావుల వద్దకు నీళ్లున్న కుంతల వద్దకు పోయి ప్రాణాలు పోగొట్టుకోకండి రోడ్ల పైన కుక్కలు ఉంటాయి జాగ్రత్తగా ఇంట్లో ఉండండి పక్క ఇంటి భవనాల మెట్లు ఎక్కకండి. కరెంట్ వైర్లకు దూరంగా ఉండండి మీ ప్రాణాలకు మీరే రక్షణ అంటూ 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు అరటి పండ్లు పంపించడం జరిగింది ఈ సందర్భంగా బొచ్చు చిన్ని కృష్ణ స్వేరో మాట్లాడుతూ తల్లిదండ్రులకు..? ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వడంతో మీ ఇంటికి వచ్చిన మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి మీ పిల్లల రక్షణ మీదే మీ కుటుంబం మీ బాధ్యత మీ పిల్లలకు కోడింగ్ భాష చెస్ కంప్యూటర్ పెయింటింగ్ డాన్స్ లాంటివి నేర్పించండి సమాజంలో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాణాలు పోయి దూరమై..... బాధపడుతున్న... కుటుంబాలను చూస్తున్నాం... మీ కొడుకును కూతురును ఒకే విధంగా పెంచండి. సమాజంలో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలపై వివక్ష చూపుతున్నారు.



అమ్మాయిలు చిన్న వయసులోనే వివిధ రంగాలలో విజేతలుగా రాణిస్తున్నారు. మాలవత్ పూర్ణ చిన్న వయసులోనే ఎవరెస్ట్ శిఖరం ఎక్కి ఎంతోమంది అమ్మాయిలకు ఆదర్శంగా నిలిచారు. తల్లిదండ్రులు..కొందరు అబ్బాయిలను ప్రేమగా పెంచిన వారు కోరుకున్న విధంగా విజయాలను సాధించలేకపోతున్నారు.. ప్రతిభ ఎవరి సొత్తు కాదు మగవాళ్ళైనా ఆడవాళ్ళైనా వారి సొంత ప్రతిభతోనే విజయాలు ఆధారపడి ఉంటాయి తల్లిదండ్రులు... తమ పిల్లలను ప్రేమగా పెంచడం తప్పు కాదు కొందరు పిల్లలు తప్పులు చేసినప్పుడు ఇది తప్పని తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజేయాలి. తమ పిల్లలు ఏ పని చేసిన మంచిదే అని అనుకోవద్దు. తమ పిల్లలు పెద్దవారితో తాత అమ్మలతో ప్రేమగా మంచిగా మాట్లాడాలని చెప్పాలి చిన్న వయసులోనే తమ పిల్లలకు సమాజంలో స్నేహభావంతో ఉంటు ఇతరులకు సహాయం చేసే విధంగా ప్రోత్సహించాలి పుట్టుకతో ఎవరు దొంగలుగాను వివిధ నేరాలు చేసే వ్యక్తులుగాను పుట్టరు సమాజంలో పరిస్థితుల వలన కొందరు దొంగలుగాను మోసగాలుగాను తయారవుతున్నారు బాధ్యత గల తల్లిదండ్రులు.. ఇంట్లోతమ పిల్లలను పద్ధతిగా పెంచుతూ

దేశ ప్రగతి చేయూతను అందిస్తున్నారు.పిల్లలు దూరమైనాక బాధపడితే ప్రయోజనం ఉండదు... మీ కళ్ళముందే తిరిగే పిల్లలను జాగ్రత్తగా చూసుకోవడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత.. మీ పిల్లల రక్షణ మీదే.. మీ కుటుంబం... మీ బాధ్యత...... ఈ కార్యక్రమంలో బొచ్చు కృష్ణ ఫర్ శివ చెరిపెల్లి సతీష్ ఒంటెరు రామ్ వివిధ గురుకుల పాఠశాలలో చదువుతున్న 5 6 7 8 9 తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు బి. చిన్నికృష్ణ స్వేరో అంబేద్కర్ సేవాసమితి పరకాల జిల్లా హనుమకొండ.

# రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా ప్రభుత్వంలో రైతే రాజు
- శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు



మంథని, ఏప్రిల్ 25 (క్రాంతిన్యూస్ ): రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా ప్రభుత్వంలో రైతే రాజు అని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పేర్కొన్నారు. శుక్రవారం మంథని నియోజకవర్గ మల్హర్ రావు మండలం కొండంపేట గ్రామంలో ప్యాక్స్ వారి అధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతుల సంక్షేమమే ద్యేయంగా.. రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. వరి దాన్యం



విక్రయించే రైతులందరికి కనీస మద్దతు ధరతో వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

# మోతి నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్పల్లి,25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని మోతీ నగర్ లో లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సౌజన్యంతో పాండురంగారావు నగర్ పార్కు వద్ద సాధురం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ఐ" విజన్ సెంటర్ ను ఈరోజు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాజీ కౌన్సిలర్ సత్యనారాయణలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ఎవరైనా ఈ శిబిరం వద్ద పరీక్షలు నిర్వహించుకోవచ్చు అని .. అన్ని ఏర్పాట్లు చేసిన లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సభ్యులను అలాగే సాధురం ఆస్పటల్ సిబ్బందిని అభినందించారు.. లైన్స్ క్లబ్ సభ్యులు మరియు సాధురం ఆస్పటల్ సిబ్బంది మాట్లాడుతూ ఈ కంటి శిబిరం మోతీ నగర్ పాండురంగారావు నగర్ పార్కు వద్ద ప్రతినెల 2 మరియు 4 వ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని ..ఎవరైనా కంటి సమస్యలు ఉన్న ఎడల ఇక్కడ పరీక్షలు చేయించుకోవచ్చు అని.. అలాగే సమస్య ఉన్నవారికి ఉచితంగా మందులు, ఆపరేషన్లు కూడా తామే చేయిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జగన్ మాజీ మల్టిపుల్ చైర్ పర్సన్ ప్రేమ్ కుమార్, సాధురం హాస్పటల్ చైర్మన్ హరీష్ సహాని, సెక్రటరీ కిషోర్ చాపియా, లైన్స్ క్లబ్ మెంబర్లు.. టీవీ. సుబ్బారావు, నాగరాజు, సత్యనారాయణ మరియు ఇతర సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# ఉగ్రదాడి ఎఫెక్ట్..

## తిరుమలలో ఈ రూల్స్ తప్పనిసరి..



కశ్మీర్, పహల్గాం ఉగ్రదాడుల తర్వాత దేశవ్యాప్తంగా హైఅలర్ట్ నెలకొంది. టూరిస్టు ప్రాంతాలు, రద్దీ ప్రదేశాలు, ఆలయాల దగ్గర భద్రత కట్టుదిట్టం చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ సెక్యూరిటీ పెంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం మొదటినుంచీ ఉగ్రవాదుల హిట్ లిస్ట్‌లో ఉండటంతో ఏ చిన్ని లూప్ హోల్ లేకుండా ప్రాబ్లమ్స్ ఫిక్స్ చేస్తున్నారు. అందులో భాగంగా.. తిరుమలకు రాకపోకలు సాగించే ట్యాక్సీ డ్రైవర్లకు టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ అనేక సూచనలు చేశారు. భక్తులతో వ్యవహరించాల్సిన తీరు.. అనుమానాస్పద వస్తువులను గుర్తించడం.. వెంటనే స్పందించడం.. తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి 450 మంది వరకు టాక్సీ డ్రైవర్లు, ఓనర్లు హాజరయ్యారు.

### డ్రైవర్లే పోలీసులు, సైనికులు

వాహన డ్రైవర్లు కనబడని పోలీసులని.. ఒక్కో సందర్భంలో మీరిచ్చే చిన్న సమాచారమే పెద్ద ఉపద్రవం నుంచి కాపాడవచ్చనే విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. తిరుమలలో ఉన్న ప్రతి ఒక్కరూ.. ఒక సైనికుడులా పని చేయాలని అన్నారు.

### అనుమానం వచ్చిన వెంటనే..

వాహన డ్రైవర్లు లైసెన్స్, గుర్తింపు కార్డు తప్పనిసరి అని తేల్చిచెప్పారు. భక్తులతో మర్యాద పూర్వకంగా, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నిషేధిత వస్తువులు తిరుమలకు తీసుకురాకూడదని.. అలాంటి వస్తువులు ఎవరు తీసుకు వచ్చినా వెంటనే పోలీసులకు, టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. అలాగని భక్తులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

### డయల్ 112..

వాహనంలో ఎక్కినవారు నేరస్తులు కానీ, దొంగలు కానీ, ఉగ్రవాదులు కానీ అయింటారని అనుమానం వస్తే.. వెంటనే డయల్ 112 నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. తిరుమలలో ఎవరైన భక్తులు మిస్సింగ్ అయినట్లు తెలిస్తే.. డ్రైవర్ల వాట్సాప్ గ్రూపులో, పోలీసులకు షేర్ చేయాలన్నారు. తిరుమలలో శాంతిభద్రత అత్యంత ముఖ్యమని చెప్పారు టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ హర్షవర్ధన్ రాజు.

# చర్చిలో చిన్నారిని బలిచ్చారా? విశాఖలో కలకలం..

11 ఏళ్ల చిన్నారి. చర్చిలో చనిపోయి ఉంది. ముఖానికి చున్నీ చుట్టి ఉంది. నోట్లో గుడ్డలు కుక్కిన ఆనవాళ్లు ఉన్నాయి. ప్రార్థనల కోసం తీసుకెళ్లిన ఆ బాలికకు అసలేమైంది? ఎలా చనిపోయింది? ఎవరు చంపారు? బలి ఇచ్చారా? బలవంతం చేశారా? విశాఖలో తీవ్ర కలకలం రేపుతోంది ఆ పాప మరణం.



**అసలేం జరిగిందంటే..**

విజయనగరం జిల్లా దెంకాడకు చెందిన 11 ఏళ్ల పూర్ణచంద్రిక ఐదో తరగతి చదువుతోంది. బాలికకు గాలి సోకిందని.. తల్లి వరలక్ష్మి, అమ్మమ్మ సరస్వతి కలిసి జ్ఞానపురం చర్చికి తీసుకొచ్చారు. చిన్నారి మానసిక స్థితి బాగాలేదని.. ప్రత్యేక ప్రార్థన చేయాలని చర్చి సిబ్బంది తెలిపారు. కాసేపు ప్రార్థనలు చేసి.. మరో ప్రార్థనా మందిరానికి పంపించారు. అయితే, వారు అక్కడినుంచి తిరిగి వచ్చి జ్ఞానపురం చర్చిలోనే ప్రార్థనలు కొనసాగించారు. అందుకు ఆ చర్చి సిబ్బంది అంగీకరించలేదు. ప్రార్థనలు ముగించాలని సూచించినా.. తల్లి-అమ్మమ్మ పట్టించుకోలేదు. చర్చి వాచ్‌మెన్ మృతురాలి తల్లిని బెదిరించినట్టు తెలుస్తోంది. కట్ చేస్తే.. సాయంత్రం 6 గంటలకు బాలిక డెడ్ బాడీ చర్చి ప్రాంగణంలో కనిపించింది. బాలిక ముఖంపై గాయాలు ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**చిన్నారిని కొట్టి చంపారా?**

బాలికకు దెయ్యం పట్టిందని నమ్మిన తల్లి, అమ్మమ్మ బాలికను శారీరకంగా హింసించినట్టు తెలుస్తోంది. ఆమెను కొట్టినట్టు.. జుట్టు పట్టుకొని లాగినట్టు చెబుతున్నారు. ఆ దెబ్బలు తట్టుకోలేక చిన్నారి చనిపోయిందని అంటున్నారు. బలి ఇచ్చారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. తనకు తెలియకుండా తన కూతురును చర్చికి తీసుకెళ్లారని బాలిక తండ్రి ఆరోపిస్తున్నారు. బాలిక తల్లి, అమ్మమ్మను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. బాలిక మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి చేసి.. ఆమె స్వగ్రామం విజయనగరం జిల్లాకు తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.



# అంత కోఆర్డినేషన్ మేం తట్టుకోలేం.. వైసీపీ కష్టాలు

ఏపీలో కూటమి ప్రభుత్వంలో అర్జంట్ గా విభేదాలు రావాలి, టీడీపీ-జనసేన కొట్టుకోవాలి. ఇదీ వైసీపీకి కావాల్సింది. వైసీపీ చేసే ప్రతి విమర్శలోనూ ఈ అంతరార్థం దాగి ఉంది. తాజాగా మరోసారి పేర్ని నాని పవన్ కల్యాణ్ పై విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు తప్పు చేస్తున్నారని, డిప్యూటీ సీఎం పవన్ ఆయనకు చిడతలు వాయిస్తూ పొగుడుతున్నారే కానీ, ప్రశ్నించడం లేదని అన్నారు. ప్రతిపక్షంగా వైసీపీ ప్రశ్నించవచ్చు కదా అని పేర్ని నానీని టార్గెట్ చేస్తూ సెటైర్లు పేలుస్తున్నారు నెటిజన్లు. ప్రతిపక్ష నేతగా జగన్ అసెంబ్లీకి వచ్చి ఆ పాత్ర పోషించవచ్చుగా అని నిలదీస్తున్నారు.

పేర్ని ఏమన్నారు..?

పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో దళితుల్ని వెలివేస్తే.. ఆయన అస్సలు పట్టించుకోలేదని విమర్శించారు పేర్ని నాని. ఒంగోలులో వీరయ్య చౌదరి అనే టీడీపీ నాయకుడు మద్యం గొడవల్లో హత్యకు గురైతే చంద్రబాబు పరుగు పరుగున అక్కడకు వెళ్లారని కూడా వెటకారం చేశారు. అంటే కూటమి నేతలకు డబ్బున్నవాళ్లే కనపడతారా..? పేదలు, సామాన్యులు, దళితులను వారు పట్టించుకోరా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని కూడా అన్నారు నాని. వైసీపీ హయాంలో అప్పులపై టీడీపీ అనుకూల మీడియా విష ప్రచారం చేసిందని అన్నారు. పవన్ కళ్యాణ్, పురందేశ్వరి కూడా వంతపాడారని, ఇప్పుడు కూటమి సర్కారు లక్షా 3 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిందని దీనికి సమాధానం ఎలా చెబుతారని ప్రశ్నించారు. చంద్రబాబుని పొగడటమే పవన్ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు పేర్ని నాని.

**కూటమి విడిపోదా..?**

జెండాలు జత కట్టడమే మీ అజెండా అంటూ ఎన్నికల వేళ వైసీపీ ఓవర్ కాన్ఫిడెన్స్ ప్రదర్శించిందనే విమర్శలున్నాయి. టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి కట్టడం వల్ల తమకే ప్రయోజనం అని వైసీపీ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. తీరా కూటమి వల్లే తాము ఓడిపోయామని ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మరి 2029నాటికి కూడా కూటమి ఇలాగే ఉంటే ఎవరికి నష్టం. వైసీపీ తిరిగి సింగిల్ గా పోటీ చేసి నెగ్గుకు రాగలదా..? ఆ అనుమానంతోనే కూటమి బీటలు వారాలని కోరుకుంటున్నారు వైసీపీ నేతలు. పవన్ పై కొంతమంది సింపతీ చూపిస్తారు, మరికొందరు నేరుగా పవన్ నే టార్గెట్ చేస్తారు.

బొత్స అలా..?

వైసీపీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, పవన్ కల్యాణ్ పై ఎక్కడలేని సింపతీ చూపెట్టేవారు. పవన్ వార్తలను టీడీపీ అనుకూల మీడియా ప్రముఖంగా ప్రచురించడం లేదని బాధపడేవారు. కూటమిలో పవన్ ని పట్టించుకోవడం లేదని కూడా అన్నారాయన. ఇటు పేర్ని నాని, రోజా వంటి నేతలు మాత్రం పవన్ కల్యాణ్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. చంద్రబాబుని ఆయన ప్రశ్నించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఆ పనేదే ప్రతిపక్ష నేతగా జగన్ చేయొచ్చు కదా అని ప్రజలు అడుగుతుంటే మాత్రం వారు సమాధానం చెప్పుకోలేకపోతున్నారు.

### ఆశ నెరవేరుతుందా..?

కూటమి విడిపోతే మిత్రభేదం అనే ఫార్ములాతో పెద్ద దెబ్బ కొట్టొచ్చనేది వైసీపీ ఐడియా. కానీ ఇప్పుడల్లా ఆ పాచిక పారేలా లేదు. కూటమి రోజు రోజుకీ బలబడుతోంది. మొత్తమ్మీద టీడీపీ-జనసేన సమన్వయాన్ని వైసీపీ తట్టుకోలేకుండా ఉంది. ఈ విషయం ఆ పార్టీ నాయకుల మాటల్లోనే అర్థమవుతోంది.

# ఏపీ కూటమి ప్రభుత్వంలో అర్జంట్ గా విభేదాలు రావాలి, టీడీపీ-జనసేన కొట్టుకోవాలి.

**ఇదీ వైసీపీకి కావాల్సింది. వైసీపీ చేసే ప్రతి విమర్శలోనూ ఈ అంతరార్థం దాగి ఉంది. తాజాగా మరోసారి పేర్ని నాని పవన్ కల్యాణ్ పై విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు తప్పు చేస్తున్నారని, డిప్యూటీ సీఎం పవన్ ఆయనకు చిడతలు వాయిస్తూ పొగుడుతున్నారే కానీ, ప్రశ్నించడం లేదని అన్నారు. ప్రతిపక్షంగా వైసీపీ ప్రశ్నించవచ్చు కదా అని పేర్ని నానీని టార్గెట్ చేస్తూ సెటైర్లు పేలుస్తున్నారు నెటిజన్లు. ప్రతిపక్ష నేతగా జగన్ అసెంబ్లీకి వచ్చి ఆ పాత్ర పోషించవచ్చుగా అని నిలదీస్తు**



వన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో దళితుల్ని వెలివేస్తే.. ఆయన అస్సలు పట్టించుకోలేదని విమర్శించారు పేర్ని నాని. ఒంగోలులో వీరయ్య చౌదరి అనే టీడీపీ నాయకుడు మద్యం గొడవల్లో హత్యకు గురైతే చంద్రబాబు పరుగు పరుగున అక్కడకు వెళ్లారని కూడా వెటకారం చేశారు. అంటే కూటమి నేతలకు డబ్బున్నవాళ్లే కనపడతారా..? పేదలు, సామాన్యులు, దళితులను వారు పట్టించుకోరా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని కూడా అన్నారు నాని. వైసీపీ హయాంలో అప్పులపై టీడీపీ అనుకూల మీడియా విష ప్రచారం చేసిందని అన్నారు. పవన్ కళ్యాణ్, పురందేశ్వరి కూడా వంతపాడారని, ఇప్పుడు కూటమి సర్కారు లక్షా 3 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిందని దీనికి సమాధానం ఎలా చెబుతారని ప్రశ్నించారు. చంద్రబాబుని పొగడటమే పవన్ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు పేర్ని నాని.

కూటమి విడిపోదా..?

జెండాలు జత కట్టడమే మీ అజెండా అంటూ ఎన్నికల వేళ వైసీపీ ఓవర్ కాన్ఫిడెన్స్ ప్రదర్శించిందనే విమర్శలున్నాయి. టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి కట్టడం వల్ల తమకే ప్రయోజనం అని వైసీపీ నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. తీరా కూటమి వల్లే తాము ఓడిపోయామని ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మరి 2029నాటికి కూడా కూటమి ఇలాగే ఉంటే ఎవరికి నష్టం. వైసీపీ తిరిగి సింగిల్ గా పోటీ చేసి నెగ్గుకు రాగలదా..? ఆ అనుమానంతోనే కూటమి బీటలు వారాలని కోరుకుంటున్నారు వైసీపీ నేతలు. పవన్ పై కొంతమంది సింపతీ చూపిస్తారు, మరికొందరు నేరుగా పవన్ నే టార్గెట్ చేస్తారు.

బొత్స అలా..?

వైసీపీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, పవన్ కల్యాణ్ పై ఎక్కడలేని సింపతీ చూపెట్టేవారు. పవన్ వార్తలను టీడీపీ అనుకూల మీడియా ప్రముఖంగా ప్రచురించడం లేదని బాధపడేవారు. కూటమిలో పవన్ ని పట్టించుకోవడం లేదని కూడా అన్నారాయన. ఇటు పేర్ని నాని, రోజా వంటి నేతలు మాత్రం పవన్ కల్యాణ్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. చంద్రబాబుని ఆయన ప్రశ్నించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఆ పనేదే ప్రతిపక్ష నేతగా జగన్ చేయొచ్చు కదా అని ప్రజలు అడుగుతుంటే మాత్రం వారు సమాధానం చెప్పుకోలేకపోతున్నారు.

ఆశ నెరవేరుతుందా..?

కూటమి విడిపోతే మిత్రభేదం అనే ఫార్ములాతో పెద్ద దెబ్బ కొట్టొచ్చనేది వైసీపీ ఐడియా. కానీ ఇప్పుడల్లా ఆ పాచిక పారేలా లేదు. కూటమి రోజు రోజుకీ బలబడుతోంది. మొత్తమ్మీద టీడీపీ-జనసేన సమన్వయాన్ని వైసీపీ తట్టుకోలేకుండా ఉంది. ఈ విషయం ఆ పార్టీ నాయకుల మాటల్లోనే అర్థమవుతోంది.

# మోతి నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్పల్లి,25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని మోతీ నగర్ లో లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సౌజన్యంతో పాండురంగారావు నగర్ పార్కు వద్ద సాధురం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ఐ" విజన్ సెంటర్ ను ఈరోజు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాజీ కౌన్సిలర్ సత్యనారాయణలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ఎవరైనా ఈ శిబిరం వద్ద పరీక్షలు నిర్వహించుకోవచ్చు అని .. అన్ని ఏర్పాట్లు చేసిన లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సభ్యులను అలాగే సాధురం ఆస్పటల్ సిబ్బందిని అభినందించారు.. లైన్స్ క్లబ్ సభ్యులు మరియు






సాధురం ఆస్పటల్ సిబ్బంది మాట్లాడుతూ ఈ కంటి శిబిరం మోతీ నగర్ పాండురంగారావు నగర్ పార్కు వద్ద ప్రతినెల 2 మరియు 4 వ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని ..ఎవరైనా కంటి సమస్యలు ఉన్న ఎడల ఇక్కడ పరీక్షలు చేయించుకోవచ్చు అని.. అలాగే సమస్య ఉన్నవారికి ఉచితంగా మందులు, ఆపరేషన్లు కూడా తామే చేయిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జగన్ మాజీ మల్టిపుల్ చైర్ పర్సన్ ప్రేమ్ కుమార్, సాధురం హాస్పటల్ చైర్మన్ హరీష్ సహాని, సెక్రటరీ కిషోర్ చాపియా, లైన్స్ క్లబ్ మెంబర్లు.. టీవీ. సుబ్బారావు, నాగరాజు, సత్యనారాయణ మరియు ఇతర సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# పహల్గమ్ లో ఉగ్ర దాడిని ఖండిస్తూ జనసేన క్యాండిల్ ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్సీ నాగబాబు

-ఉగ్రవాద దాడులకు హైదరాబాద్ నగర వాసులూ బాధితులే
- పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి
- భారత ప్రభుత్వం కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటుంది
- పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరూ మృతి చెందిన మన తోటి భారతీయులకు భరోసానివ్వాలి
- నిజాంపేట నిరసన దీక్షలో జనసేన ప్రధాన కార్యదర్శి. ఎమ్మెల్సీ కె. నాగబాబు




కూకట్పల్లి ప్రతినిధి,క్రాంతిన్యూస్ : ఉగ్రవాద దాడులకు హైదరాబాద్ నగర వాసులూ బాధితులేనని, ఉగ్ర దాడుల ప్రభావం, దాని పర్యవసానానికి సంబంధించి హైదరాబాద్ నగర వాసులకు అవగాహన, అనుభవం ఉన్నదని, గతంలో గోకుల్ చాట్, దిల్?సుఖ్?నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన దుశ్చర్యల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు ఇప్పటికీ రోదిస్తూనే ఉన్నారని, తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతున్న వారు ఎందరో ఇంకా అదే భయంతో కొట్టుమిట్టాడుతున్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె. నాగబాబు స్పష్టం చేశారు. జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ సంతాప దినాలు నిర్వహించాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు కె. నాగబాబు గురువారం సాయంత్రం హైదరాబాద్ నిజాంపేట క్రాస్ రోడ్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వెంటాడి మరీ కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉన్నదని, గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరూ మృతి చెందిన మన తోటి భారతీయుల కుటుంబాలకు భరోసానివ్వాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి కూసంపూడి శ్రీనివాస్, తెలంగాణ నాయకులు సాగర్ ఆర్. కె. నాయుడు, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, రాధారం రాజలింగం, కావ్య, శ్రీమతి శిరీష, శ్రీ రాజేష్, మాధవ రెడ్డి, నందగిరి సతీష్ తదితరులు

# కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయం - ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు

క్రాంతిన్యూస్ : పేద ప్రజలకు అండగా ఉంటూ పేద కుటుంబాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం చేపట్టడంతో పాటు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్ లను అందించడం అభినందనీయమని కూకట్పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం కెపిహెచ్బి కాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆలయ చైర్మెన్ చెరుకు కుమారస్వామి ఆధ్వర్యంలో సెల్ వెల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుబ్బారావు సహకారంతో నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో MLA ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు కుట్టు శిక్షణ కార్యక్రమంలో కుట్టిన పలు వస్త్రాలను, నూతన డిజైన్ డ్రెస్ లను పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, మిషన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుమారస్వామి , సుబ్బారావు అందిస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మిషన్ల పంపిణీ కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు ఆరువేల మందికి కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నామని, నేర్చుకున్న వారికి ఉచితంగా మిషన్లను కూడా అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని మహిళలందరికి ఉపయోగపడేలా సుమారు నాలుగువేల గజాల స్థలాన్ని కూడా ఎంపిక చేసి కేటాయింపుకు కలెక్టర్ కు లేక రాయడం జరిగిందన్నారు. స్థలం కేటాయింపు జరిగితే మహిళకు మంచి భవనం నిర్మించి అందులోనే మహిళా బ్యాంక్ కూడా ఏర్పాటు చేసి పలు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. దురదృష్ట వశాత్తు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రాలేదని, ఇప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తప్పకుండా స్థలాన్ని కేటాయించి మహిళలకు భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు బొడ్ల గోపాల కృష్ణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకుడు కచిన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పాడి పరిశ్రమలో రైతులు అభివృద్ధి వైపు వెళ్లాలి

## రైతు కమిషన్ మెంబర్ కె.వి.యన్.రెడ్డి



వనపర్తి ప్రతినిధి, 25 ఏప్రిల్, (క్రాంతిన్యూస్ ): రైతులు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం ద్వారా స్థిరమైన ఆదాయం మరియు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులను సులభంగా పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ మెంబర్ కె.వి.యన్. రెడ్డి అన్నారు. పెద్దమందడి రైతు వేదిక వద్ద శుక్రవారం నిర్వహించిన పాడి పరిశ్రమపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.పాడి పరిశ్రమ ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆదాయం పొందే అవకాశముందని చెప్పారు. ఇది రైతులకు నిత్యావసర ఖర్చుల నిర్వహణలో ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. పశువుల నుంచి వచ్చే పాలు, ఎరువులు రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.డైరీ ప్రారంభ దశలో రైతులు తక్కువ ఖర్చుతో 1 లేదా 2 ఆవులు లేదా బర్రెలతో ప్రారంభించాలన్నారు. ఒక్కసారిగా 50 నుంచి 100 పశువులు కొనుగోలు చేయడం వల్ల ఆర్థిక భారం పెరిగి నష్టాలు ఎదురయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. మొదట రెండు పశువులతో మొదలెట్టి, మూడు నెలల తర్వాత మరిన్ని పెంచడం వల్ల లాభదాయకంగా ఉంటుందన్నారు. పశువులకు సమపాళ్లలో పోషకాహారం అందించడం వల్ల పాల దిగుబడి పెరిగి రైతుల ఆదాయం మరింత మెరుగవుతుందని పేర్కొన్నారు. డైరీ ద్వారా వచ్చే ఎరువును పొలాల్లో ఉపయోగించటం వల్ల భూమి సారవంతం కావడం, వ్యవసాయ ఉత్పత్తిలో మెరుగుదల సాధ్యమవుతుందన్నారు.రైతులకు సహకరించేందుకు బ్యాంకులు ముందుకు రావాలన్నారు. ఇప్పటికే అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా దేశానికి రూ.లక్ష కోట్ల నిధులు లభించాయని, రాష్ట్రానికి దాదాపు రూ.3000 కోట్లు వచ్చినట్టు తెలిపారు. వాటిలో భాగంగా రూ.5 కోట్లు షూరిటీ లేకుండా అప్పుగా రైతులకు అందించామని చెప్పారు. దీనిపై బ్యాంకులు దృష్టి పెట్టి మరింత మేలు చేయాలన్నారు.పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ ఇచ్చే యోచనలో ఉందని వెల్లడించారు. డైరీ పరిశ్రమ రైతులకు ఆర్థిక భద్రత కలిగించే స్థిర ఆదాయ మార్గమని ఆయన స్పష్టంగా చెప్పారు.

ఈ కార్యక్రమంలో కాన్ఫిడేజర్ ఇండియా ఫార్మర్ ప్రొడ్యూసర్ శ్రీనివాస్, వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి, టీజీవీబీ మైకాంత్, ఎల్డీఎం శివ, యూనియన్ బ్యాంక్ చీఫ్ రమేష్, డిసిసిబి కొత్తకోట ప్రదీప్, టి జి బి వి మేనేజర్ జ్ఞానేశ్వర్, ధనుంజయ,గట్టు మన్యం,కురు మూర్తి,వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికో మనిషి ఊరుకో బండి కెసిఆర్ సభకు రండి

## బిఆర్ఎస్ యూత్ నాయకుడు మడికొండ ప్రవీణ్


పరకాల, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): 27 తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని యూత్ నాయకుడు మడికొండ ప్రవీణ్ అన్నారు పరకాల ప్రాంత కార్మిక కర్షకులకు ప్రజలకు యువత కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మడికొండ ప్రవీణ్ మాట్లాడుతూ,, 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షల ప్రతిరూపంగా 2001 ఏప్రిల్ లో ఆవిర్భవించిన టిఆర్ఎస్ ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా నిలిపి తెలంగాణ ప్రజలను ఏకతాటిపై నడిపి ఎన్నో కష్టనష్టాలకు అవమానాలకు అణిచివేతకు వెనకడుగు వేయకుండా ప్రజలను అంటిపెట్టుకొని రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్.



నాడు స్వరాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో. ఆ తర్వాత 10 యేండ్లు అధికారంలో, నేడు ప్రతి పక్షంలో ,తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజల తరుపున నిలబడ్డది కేసీఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా మాత్రమేనన్నారు. 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం పదేళ్ల పాలన మేలవింపు తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన టిఆర్ఎస్ పార్టీ ఉద్యమం పిడికిలెత్తి రజతోత్సవ వేడుకలకు సిద్ధమవుతుంది. టిఆర్ఎస్ 25 ఏళ్ల మహాప్రస్థానం సందర్భంగా ఈనెల ఏప్రిల్ 27న మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ప్రజా పాలన కాదని రాక్షస పాలనని దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలకు రజతోత్సవ సభ భరోసానిస్తుందని,పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పిలుపుమేరకు పరకాల ప్రాంత ప్రజలు యువత మహిళలు కార్మికులు రైతాంగం ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకై జరుగుతున్న మహోద్యమంలో భాగస్వాములు కావాలని, ప్రవీణ్ అన్నారు


# మోతి నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్పల్లి,25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని మోతీ నగర్ లో లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సౌజన్యంతో పాండురంగారావు నగర్ పార్కు వద్ద సాధురం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ఐ" విజన్ సెంటర్ ను ఈరోజు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాజీ కౌన్సిలర్ సత్యనారాయణలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ఎవరైనా ఈ శిబిరం వద్ద పరీక్షలు నిర్వహించుకోవచ్చు అని .. అన్ని ఏర్పాట్లు చేసిన లైన్స్ క్లబ్ బంజారాహిల్స్ సభ్యులను అలాగే సాధురం ఆస్పటల్ సిబ్బందిని అభినందించారు.. లైన్స్ క్లబ్ సభ్యులు మరియు సాధురం ఆస్పటల్ సిబ్బంది మాట్లాడుతూ ఈ కంటి శిబిరం మోతీ నగర్ పాండురంగారావు నగర్ పార్కు వద్ద ప్రతినెల 2 మరియు 4 వ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని ..ఎవరైనా కంటి సమస్యలు ఉన్న ఎడల ఇక్కడ పరీక్షలు చేయించుకోవచ్చు అని.. అలాగే సమస్య ఉన్నవారికి ఉచితంగా మందులు, ఆపరేషన్లు కూడా తామే చేయిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జగన్ మాజీ మల్టిపుల్ చైర్ పర్సన్ ప్రేమ్ కుమార్, సాధురం హాస్పటల్ చైర్మన్ హరీష్ సహాని, సెక్రటరీ కిషోర్ చాపియా, లైన్స్ క్లబ్ మెంబర్లు.. టీవీ. సుబ్బారావు, నాగరాజు, సత్యనారాయణ మరియు ఇతర సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# అమరులకు కొవ్వొత్తులతో నివాళి

మెదక్ ప్రతినిధి:25 ఏప్రిల్( క్రాంతిన్యూస్ ): జమ్మూకశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలో ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డా. శివదయాల్ మాట్లాడుతూ సామాన్య ప్రజలపై ఉగ్రవాదుల దాడులు సరికాదన్నారు. టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు డాక్టర్లు చంద్రశేఖర్, విజయ్ కుమార్, నవీన్ కుమార్, పెంటాగౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రమౌళి, అశోక్ కుమార్, సుష్మా, సునితా తదితరులు పాల్గొన్నారు.






# వేసవిలో తప్పక తినాల్సిన ఆరోగ్యకరమైన పండు ఇది..!

హెల్త్ న్యూస్, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): స్ట్రాబెరీ రూపంలో అందంగా మెరిసిపోయే లిచీ పండ్లు భలే రుచిగా ఉంటాయి. కేవలం రుచిలో మాత్రమే కాదు.. లిచీ పండ్లు ఎన్నో పోషకాలతో నిండి ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో విటమిన్స్, ఖనిజాలకి గొప్ప మూలం అని చెబుతున్నారు. ముఖ్యంగా వేసవిలో నీటిశాతం అధికంగా ఉండి, జ్యూసీగా ఉండే లిచీ తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ పండు ఎంత రుచికరమైనదో అంతే ఔషధ గుణాలతో నిండి ఉంటుందని చెబుతున్నారు. మరి ఈ లిచీ పండ్ల ప్రత్యేకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..



వేసవిలో వచ్చే చాలా రకాల పండ్లలో లిచీ కూడా ఒకటి. అధిక నీరు, జ్యూస్ ఎక్కువగా ఉండే లిచీ పండ్లను తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇది జీవక్రియను బలపరుస్తుంది. ఇది త్వరగా పొట్ట నిండుగా ఉండేలా చేస్తుంది. ఫలితంగా బరువును తగ్గిస్తుంది. లిచీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. లిచీలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. లిచీలోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వృద్ధాప్య సంకేతాలను నివారిస్తుంది.

లిచీ తక్కువ కేలరీలు కలిగిన పండు. దీంతో ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు, లిచీ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. నరాల సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. గుండెను ఆరోగ్యం ఉంచేందుకు అవసరమైన పాలిపినాల్స్ లిచీలో అధికంగా ఉన్నాయి. పాలిపినాల్స్ క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా అరికడతాయి. ఈ పండ్లను తరచూ తినటం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ సమస్య ఉండదని చెబుతున్నారు. తెల్ల రక్త కణాల పనితీరును మెరుగు పరిచేందుకు లిచీ సహకరిస్తుంది. శరీరంలోని బాక్టీరియాలు, వైరస్‌లను నానశనం చేస్తుంది.

లిచీలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, వీటిని ఖాళీ కడుపుతో అస్సలు తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే, పచ్చిగా ఉండే లిచీ పండ్ల జోలికి అస్సలు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. లిచీ పండ్లు కొన్నిసార్లు కొన్ని ఇబ్బందులను కలిగిస్తాయని చెబుతున్నారు.

# సబ్జా గింజలు నీటిలో నానబెట్టి తాగితే...

హెల్త్ న్యూస్, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): సబ్జా గింజలు. ఈ సబ్జా గింజలు వేసవిలో ప్రయోజనకరంగా ఉంటాయి, ఎందుకంటే వాటికి చల్లబరిచే గుణాలు ఉంటాయి. అవి శరీర వేడిని తగ్గించడానికి మరియు కడుపును ఉపశమనం చేయడానికి సహాయపడతాయి. ఆయుర్వేద ఔషధాలలో ఈ గింజలు కీలకం. వీటిని తీసుకుంటుంటే ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు చాలా వున్నాయి. అవేమిటో తెలుసుకుందాము.సబ్జా గింజలు తీసుకుంటే అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, ఒత్తిడి, టైప్ 2 మధుమేహం నుండి ఉపశమనాన్ని అందిస్తాయి.సబ్జా గింజల మిల్క్ షేక్ తాగితే చాలాసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది.సబ్జా విత్తనాల్లో మల్టీవిటమిన్‌లతో పాటు క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్ వంటి పోషకాలు ఉంటాయి. సబ్జాల్లో వున్న ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ శరీరంలో కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది.సబ్జా గింజలను తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది, ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులకు మంచిది.సబ్జా గింజలు శరీరాన్ని సహజంగా డిటాక్స్ చేయడంతో జీర్ణ వాహిక నుండి గ్యాస్‌ను తొలగించడంలో సహాయపడుతుంది.అసిడిటీ-గుండెల్లో మంట చికిత్సలో సబ్జా గింజలు శరీరంలో హెచ్‌సిఎల్ యొక్క ఆమ్ల ప్రభావాన్ని తటస్థీకరిస్తుంది.నీటిలో నానబెట్టిన సబ్జా విత్తనాలను తింటే కడుపులో మంట నుండి ఉపశమనం లభిస్తుంది.



# కాళ్లు చెప్పే గుండె జబ్బు సంకేతాలు

హెల్త్ న్యూస్, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):గుండె ఆర్టరీలలో అడ్డంకులు, లేదా క్లాగ్డ్ ఆర్టరీలు, అథెరోస్క్లెరోసిస్ అనే పరిస్థితి వల్ల సంభవిస్తాయి. ఈ పరిస్థితిలో, కొవ్వు, కొలెస్ట్రాల్, మరియు ఇతర వ్యర్థ పదార్థాలతో కూడిన ప్లాక్ ఆర్టరీల గోడలపై జమ అవుతుంది, దీనివల్ల రక్త ప్రవాహం తగ్గుతుంది. ఈ అడ్డంకులు గుండెకు ఆక్సిజన్-రిచ్ రక్త సరఫరాను పరిమితం చేస్తాయి, ఇది గుండెపోటు లేదా స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఈ లక్షణాలు తరచుగా రాత్రి సమయంలో కాళ్లు పాదాల్లో (పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్,) కనిపిస్తాయి, వీటిని ముందుగానే గుర్తించడం ఆరోగ్య రక్షణకు కీలకం.



కాళ్లలో నొప్పి అసౌకర్యం

గుండె ఆర్టరీలలో అడ్డంకుల వల్ల కాళ్లకు రక్త సరఫరా తగ్గడం వల్ల, ముఖ్యంగా రాత్రి సమయంలో, కాళ్లలో నొప్పి లేదా అసౌకర్యం కనిపిస్తుంది. ఈ నొప్పి తిమ్మిరి, బరువుగా ఉన్న భావన, లేదా కండరాల తిమ్మిరి (క్లాడికేషన్) రూపంలో ఉండవచ్చు. ఈ లక్షణాలు నడవడం లేదా శారీరక శ్రమ తర్వాత మరింత తీవ్రమవుతాయి మరియు విశ్రాంతి తీసుకున్నప్పుడు తగ్గవచ్చు. ఈ నొప్పి రెండు రోజుల కంటే ఎక్కువ కొనసాగితే, ఇది గుండె అడ్డంకుల హెచ్చరిక సంకేతంగా పరిగణించాలి మరియు వైద్యుడిని సంప్రదించాలి.

చల్లని పాదాలు తిమ్మిరి

రాత్రి సమయంలో పాదాలు లేదా కాళ్లు చల్లగా లేదా తిమ్మిరిగా అనిపించడం గుండె ఆర్టరీలలో అడ్డంకుల సాధారణ లక్షణం. రక్త ప్రవాహం తగ్గడం వల్ల పాదాలకు తగినంత ఆక్సిజన్ మరియు పోషకాలు అందవు, దీనివల్ల చల్లదనం లేదా “పిన్స్ అండ్ నీడిల్స్” వంటి తిమ్మిరి సంచలనం కలుగుతుంది. ఈ లక్షణం ఒక పాదం లేదా కాలు మరొకటి కంటే చల్లగా ఉన్నప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తుంది, ఇది పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ సూచన కావచ్చు. ఈ సంచలనం తరచూ జరిగితే, వెంటనే వైద్య సలహా తీసుకోవడం ముఖ్యం.

కాళ్లలో వాపు

కాళ్లు, చీలమండలు, లేదా పాదాలలో వాపు (ఎడెమా) కూడా గుండె ఆర్టరీల అడ్డంకుల సంకేతంగా ఉండవచ్చు. రక్త ప్రవాహం సరిగా లేకపోవడం వల్ల శరీరంలో ద్రవం పేరుకుపోతుంది, ఇది రాత్రి సమయంలో మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ వాపు షూస్ గట్టిగా అనిపించడం లేదా చర్మంపై గుండె ఒత్తిడి తర్వాత గుంతలు ఏర్పడటం వంటి రూపంలో కనిపిస్తుంది. ఈ లక్షణం గుండె సమస్యలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యల సూచన కావచ్చు కాబట్టి, దీన్ని నిర్లక్ష్యం చేయకూడదు.

చర్మం రంగు ఆకృతిలో మార్పులు

గుండె ఆర్టరీలలో అడ్డంకుల వల్ల కాళ్లు మరియు పాదాల చర్మంలో గుర్తించదగిన మార్పులు సంభవిస్తాయి. చర్మం మెరిసేలా, నీలం లేదా ఊదా రంగులో కనిపించవచ్చు, లేదా లేత రంగులో మారవచ్చు, ఇవన్నీ ఆక్సిజనేటెడ్ రక్తం లోపం వల్ల ఏర్పడతాయి. అదనంగా, కాళ్లు లేదా పాదాలపై జుట్టు పెరుగుదల తగ్గడం లేదా పూర్తిగా ఆగిపోవడం కూడా ఈ సమస్య సూచనగా ఉంటుంది, ఎందుకంటే జుట్టు ఫోలికల్స్‌కు తగినంత పోషకాలు అందవు. ఈ మార్పులు రాత్రి సమయంలో మరింత గుర్తించదగినవిగా ఉంటాయి మరియు ఇవి గుండె ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచిస్తాయి.

నీరసం రెస్ట్‌లెస్ లెగ్స్ సిండ్రోమ్

కాళ్లలో నీరసం లేదా రెస్ట్‌లెస్ లెగ్స్ సిండ్రోమ్ (RLS) అనేది గుండె ఆర్టరీల అడ్డంకుల యొక్క మరో లక్షణం. ఆర్‌ఎల్‌ఎస్ వల్ల కాళ్లను కదల్చాలనే తీవ్రమైన కోరిక మరియు అసౌకర్య సంచలనాలు కలుగుతాయి, ఇవి రాత్రి సమయంలో తీవ్రమవుతాయి మరియు నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. ఈ సమస్య రక్త ప్రసరణ సమస్యలతో ముడిపడి ఉంటుంది మరియు గుండె ఆరోగ్యాన్ని తనిఖీ చేయాలని సూచిస్తుంది. ఈ లక్షణాలు క్రమం తప్పకుండా కనిపిస్తే, వైద్య సలహా తీసుకోవడం అవసరం.

గాయాలు మానకపోవడం

కాళ్లు లేదా పాదాలపై గాయాలు లేదా పుండ్లు నెమ్మదిగా మానడం కూడా గుండె ఆర్టరీల అడ్డంకుల హెచ్చరిక సంకేతం. రక్త ప్రవాహం తగ్గడం వల్ల గాయాలు మానడానికి అవసరమైన ఆక్సిజన్ మరియు పోషకాలు చర్మానికి అందవు, దీనివల్ల గాయాలు ఎక్కువ కాలం ఉండవచ్చు లేదా సంక్రమణకు గురవుతాయి. ఈ లక్షణం రాత్రి సమయంలో నొప్పితో కూడి ఉండవచ్చు మరియు తీవ్రమైన రక్త ప్రసరణ సమస్యలను సూచిస్తుంది. ఇటువంటి సందర్భాల్లో, వెంటనే వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం.

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం

ఈ లక్షణాలను నివారించడానికి మరియు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం అవసరం. కొలెస్ట్రాల్ తక్కువగా ఉండే ఆహారం, రోజూ 30 నిమిషాల వ్యాయామం (నడక, ఈత, లేదా యోగా), మరియు ఒత్తిడి నిర్వహణ గుండె ఆర్టరీలలో ప్లాక్ ఏర్పడకుండా నిరోధిస్తాయి. ధూమపానం మానేయడం, బరువు నియంత్రణ, మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవడం కూడా గుండె సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రక్తపోటు మరియు డయాబెటిస్ ఉన్నవారు ఈ లక్షణాలపై మరింత శ్రద్ధ వహించాలి.

# పాక్ అథ్లెట్ హర్షద్ నదీమ్‌కు ఆహ్వానం..

## వివాదంపై వివరణ ఇచ్చిన నీరజ్ చోప్రా

స్పోర్ట్స్ న్యూస్, 25 ఏప్రిల్ ( క్రాంతిన్యూస్ ): జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ మెడల్ విజేత నీరజ్ చోప్రా క్లారిటీ ఇచ్చారు. బెంగుళూరులో జరిగే ఈవెంట్‌కు పాకిస్థాన్ జావెల్ త్రోయర్ హర్షద్



నదీమ్‌ను ఆహ్వానించిన ఘటనపై స్పందించారు. కశ్మీర్‌లో ఉగ్రదాడి జరగడానికి ముందు తాను ఆ ఆహ్వానం పంపినట్లు నీరజ్ తెలిపాడు. నీరజ్ చోప్రా క్లాసిక్ జావెలిన్ త్రో ఈవెంట్‌కు రావాలని నదీమ్‌కు ఆహ్వానం పంపారు. కానీ ఆహ్వానం పంపిన రెండు రోజుల వ్యవధిలోనే ఉగ్రవాదులు కశ్మీర్‌లో దాడికి పాల్పడ్డారు. దీంతో నీరజ్ చోప్రాపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇక సోషల్ మీడియాలో నీరజ్ ఫ్యామిలీపైన కూడా ట్రోల్స్ మొదలయ్యాయి.

ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్ ద్వారా ఉత్తమ అథ్లెట్లను ఇండియాకు తీసుకురావాలన్నదే తన ఉద్దేశం అని, వరల్డ్ క్లాస్ స్పోర్టింగ్ ఈవెంట్‌లను నిర్వహించాలని భావిస్తున్నామని, సోమవారం రోజే అథ్లెట్లకు అందరికీ ఆహ్వానాలు వెళ్లాయని, పెహల్గామ్ దాడికి రెండు రోజుల ముందే ఆహ్వానాలు పంపినట్లు నీరజ్ తన ఎక్స్ అకౌంట్‌లో చెప్పాడు. ఉగ్రదాడి ఘటన తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు.. తమ కుటుంబాన్ని బాధించినట్లు చెప్పాడు. దేశ గౌరవాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన తనకు ఇప్పుడు సమాధానం ఇచ్చుకోవాల్సి వస్తోందని, తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం నిరుత్సాహానికి గురి చేస్తున్నదని, మేం చాలా సాధారణ వ్యక్తులమని, మరో విధంగా తమను చిత్రీకరించవద్దు అని నీరజ్ చోప్రా తెలిపాడు.

తన గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న మీడియాను నీరజ్ తప్పుపట్టాడు. తన మౌనాన్ని అంగీకరంగా భావించరాదు అని, ఒకప్పుడు తన తల్లిని పొగిడిన వాళ్లే ఇప్పుడు విమర్శిస్తున్నారని పేర్కొన్నాడు. దేశం గర్వించే విధంగా, ప్రపంచం గుర్తించే విధంగా మరింత కఠినంగా పనిచేయనున్నట్లు చెప్పారు.

నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌ను మే 24వ తేదీన బెంగుళూరులో నిర్వహించనున్నారు. అయితే ఆ టోర్నీలో పాల్గొనడం లేదని పాక్ అథ్లెట్ హర్షద్ నదీమ్ స్పష్టం చేశారు. ఏషియన్ చాంపియన్‌షిప్ కోసం శిక్షణా కార్యక్రమంలో పాల్గొనున్నట్లు చెప్పారు. మే 27 నుంచి 31 వరకు జరిగే ఏషియన్ చాంపియన్‌షిప్‌లో నదీమ్ పాల్గొననున్నాడు. దీని కోసం ఆయన మే 22వ తేదీన దక్షిణ కొరియా వెళ్లనున్నాడు.

# నిత్య పసిడి ధమాకా

స్పోర్ట్స్ న్యూస్, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): కొచ్చి(కేరళ) వేదికగా జరుగుతున్న జాతీయ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ అథ్లెట్ నిత్య గాదె డబుల్ ధమాకాతో అదరగొట్టింది. టోర్నీలో ఇప్పటికే 100మీటర్ల రేసులో పసిడి కొల్లగొట్టిన నిత్య తాజాగా 200మీటర్ల స్ప్రింట్‌లోనూ సత్తాచాటింది. గురువారం జరిగిన రేసును నిత్య 23.68సెకన్లలో ముగించి రెండో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. ఇదే పోటీలో పాల్గొన్న ఏంజెల్ సిల్వా (23.91సె), సుదీక్ష (24.31సె) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన నిత్య..ప్రత్యర్థులకు దీటైన పోటీనిస్తూ పసిడి కొల్లగొట్టింది.



# సెమీస్‌కు మరో ఐదుగురు బాక్సర్లు



స్పోర్ట్స్ న్యూస్, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఏషియన్ అండర్-15 బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత బాక్సర్లు అదరగొడుతున్నారు. ఈ టోర్నీలో ఇది వరకే ఆరుగురు భారత బాక్సర్లు సెమీస్ చేరగా గురువారం మరో ఐదుగురు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించారు. సెమీస్ చేరిన వారిలో ఇద్దరు మహిళా బాక్సర్లు ఉన్నారు. నెల్సన్ (55 కిలోలు), అభిజీత్ (61 కి.), లక్ష్య పొగాట్ (64 కి.), ప్రిన్సి (55 కి.), సమృద్ధి సతీశ్ (55 కి.) క్వార్టర్స్ పోరులో ప్రత్యర్థులను చిత్తు చేశారు.

# రాబోయే 78,000 ఏళ్లు కూడా మార్పేమి ఉండదు..

## ఉగ్రదాడి నేపథ్యంలో సునీల్ గవాస్కర్ కామెంట్

స్పోర్ట్స్ న్యూస్, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్.. పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. బెంగుళూరులో గురువారం ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలో ఆయన మాట్లాడుతూ కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. భారతీయులపై ఆ ఘటన తీవ్ర ప్రభావం చూపిందన్నారు. దాడికి పాల్పడిన కుట్రదారుల్నిఓ ప్రశ్న అడగాలనుకుంటున్నానని, ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్న వారిని కూడా ఓ ప్రశ్న వేయాలనుకుంటున్నానని, ఈ ఫైటింగ్‌తో ఏం సాధించామని, గత 78 ఏళ్లలో ఒక్క ఇంచు భూమి కూడా మారలేదని, అంటే రాబోయే 78 వేల ఏళ్లకు కూడా ఎటువంటి మార్పు ఉండబోదని , మరి అలాంటప్పుడు శాంతియుతంగా ఎందుకు జీవించడం లేదని గవాస్కర్ ప్రశ్నించారు. దేశాన్ని ఎందుకు బలోపేతం చేయడం లేదని అడగారు. స్టార్ స్పోర్ట్స్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మృతిచెందారు. దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకున్నది. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. దీన్ని పాకిస్థాన్ సిరీయస్‌గా తీసుకుని.. దౌత్య సంబంధాలను బ్రేక్ చేసింది.

# కోటీశ్వరుడినయ్యా.. నేను స్టార్ అనుకుంటే

## వచ్చే ఏడాది కనిపించడు: సెహ్వాగ్

స్పోర్ట్స్ న్యూస్, 25 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రాజస్తాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ని ఉద్దేశించి టీమిండియా మాజీ క్రికెటర్ వీరేందర్ సెహ్వాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చిన్న వయసులోనే పేరు ప్రఖ్యాతులు పొందిన చాలా మంది ఆటగాళ్లు.. అంతే త్వరగా కనుమరుగైపోయిన దాఖలాలు ఉన్నాయన్నాడు. కాబట్టి వైభవ్ ఆచితూచి అడుగేస్తూ కెరీర్ ప్లాన్ చేసుకోవాలని సూచించాడు.



రూ. 1.10 కోట్లకు

దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటిన పద్నాలుగేళ్ల వైభవ్ సూర్యవంశీని ఐపీఎల్- 2025 మెగా వేలంలో పేరు నమోదు చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇతర ఫ్రాంఛైజీలతో పోటీపడి మరీ రాజస్తాన్ రాయల్స్ రూ. 1.10 కోట్లకు అతడిని దక్కించుకుంది. ఇటీవల లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ సందర్భంగా వైభవ్‌కు అరంగేట్రం చేసే అవకాశం కూడా ఇచ్చింది. తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు

కెప్టెన్ సంజూ శాంసన్ గాయం కారణంగా జట్టుకు దూరం కావడంతో అతడి స్థానంలో వైభవ్ వచ్చాడు. టీమిండియా స్టార్ యశస్వి జైస్వాల్‌తో కలిపి రాజస్తాన్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. లక్నోతో మ్యాచ్ సందర్భంగా అత్యంత పిన్నవయసులోనే ఐపీఎల్‌లో అడుగుపెట్టిన క్రికెటర్‌గా చరిత్రకెక్కిన ఈ బిహార్ కుర్రాడు.. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు.

అరంగేట్రంలోనే ఈ ఘనత సాధించిన అతి కొద్ది మంది క్రికెటర్ల జాబితాలో వైభవ్ చేరిపోయాడు. ఆ మ్యాచ్‌లో మొత్తంగా 20 బంతులు ఎదుర్కొన్న వైభవ్.. 34 పరుగులు సాధించాడు. ఇక తాజాగా గురువారం ఆర్సీబీతో మ్యాచ్‌లోనూ వైభవ్ దూకుడుగానే ఆడాడు. రెండు సిక్సర్ల సాయంతో 16 పరుగులు చేసి నిష్క్రమించాడు.

కోటీశ్వరుడినయ్యా.. నేను స్టార్ అనుకుంటే వచ్చే ఏడాది కనిపించడు

ఈ పరిణామాల నేపథ్యంలో వీరేందర్ సెహ్వాగ్ క్రిక్‌బజ్ షోలో మాట్లాడుతూ.. "బాగా ఆడితే ప్రశంసిస్తారని.. ప్రదర్శన బాగా లేకుంటే విమర్శిస్తారని తెలిసిన ఆటగాడు గర్వం తలకెక్కించుకోకుండా ఉంటాడు. అతడి కాళ్లు భూమ్మీదే ఉంటాయి. కానీ చాలా మంది ఆటగాళ్లు.. ఒకటీ- రెండు మ్యాచ్‌ల ద్వారా ఫేమస్ అయిన వెంటనే దారి తప్పుతారు. తాము స్టార్ ప్లేయర్ అయిపోయామనే భ్రమలో ఆ తర్వాత కనీస ప్రదర్శన కూడా చేయలేకపోతారు.

ఇక సూర్యవంశీ విషయానికొస్తే.. అతడు మరో 20 ఏళ్ల పాటు ఐపీఎల్ ఆడాలనే లక్ష్యంతో ఉండాలి. విరాట్ కోహ్లిని చూడండి.. తను 19 ఏళ్ల వయసులో ఐపీఎల్ ఆడటం మొదలుపెట్టాడు. ఇప్పటికి 18 సీజన్లు పూర్తి చేసుకున్నాడు.

కోహ్లి మాదిరే సూర్యవంశీ ఎదిగేందుకు ప్రయత్నించాలి. అలా కాకుండా.. ఈ ఐపీఎల్ సీజన్‌లో సాధించిన దానితో సంతోషపడి.. నేను కోటీశ్వరుడిని.. నా అరంగేట్రమే అద్భుతం.. తొలి బంతికే సిక్స్ కొట్టాను.. అనే ఆలోచనలతో ఉంటే.. బహుశా వచ్చే ఏడాది మనం అతడిని చూసే అవకాశం ఉండకపోవచ్చు" అని పేర్కొన్నాడు.

ఇదిలా ఉంటే.. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీతో మ్యాచ్‌లో రాజస్తాన్ ఆఖరి వరకు పోరాడి 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. తద్వారా బెంగళూరు జట్టు ఈ సీజన్‌లో సొంత మైదానంలో తొలి విజయం సాధించగా.. రాజస్తాన్ తొమ్మిదింట ఏడు పరాజయాలు నమోదు చేసి పట్టికలో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది.

# ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్ పాత్రలో బాలీవుడ్ నటుడు




‘పఠాన్’, ‘వార్’ వంటి చిత్రాలతో దర్శకుడిగా ఫేమ్ అందుకున్నారు సిద్ధార్థ్ ఆనంద్. ప్రస్తుతం ఆయన ‘వైట్’ అనే భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపొందనున్న ఈ సినిమా కోసం ఆయన నిర్మాత మహావీర్ జైన్‌తో చేతులు కలిపారు. ఇందులో బాలీవుడ్ నటుడు విక్రాంత్ మస్సే ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. త్వరలో పట్టాలెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట చక్కర్లు కొడుతోంది.

ఇందులో విక్రాంత్.. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. కొలంబియాలో చోటు చేసుకున్న అంతర్యుద్ధాన్ని పరిష్కరించడంలో ఆయన ఏవిధంగా కీలక పాత్ర పోషించారనేది ఇందులో చూపించనున్నట్లు సమాచారం. మౌంటూ బస్సీ ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించనున్నారు. ప్రస్తుతం కొలంబియాలో ఈ సినిమాకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. రెగ్యులర్ షూట్ జులై నుంచి ప్రారంభం కానుంది. దేశవిదేశాలకు చెందిన టెక్నీషియన్స్ ఇందులో భాగం కానున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ కోసం విక్రాంత్ సన్నద్ధమవుతున్నారు. గతేడాది ఆయన శ్రీశ్రీ రవిశంకర్‌ను కలిసి ఎన్నో విషయాలడిగి తెలుసుకున్నారు.

# రామ్ గోపాల్ వర్మను రోజూ గుర్తుచేసుకుంటా: మనోజ్ బాజ్‌పేయి

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పేయి . ‘ది ఫ్యామిలీ మ్యాన్’తో తెలుగు ఆడియన్స్‌కు మరింత చేరువయ్యారు. తాజాగా ఆయన ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న ఒడుదొడుకులను వివరించారు. తాను ఎన్ని సినిమాలు చేసినప్పటికీ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో నటించిన ‘సత్య’ తనకు ఎప్పటికీ ప్రత్యేకమేనన్నారు.



“నటుడిగా ‘బండిట్ క్వీన్’ నాకు మొదటి సినిమా. కానీ, నాకు గుర్తింపు వచ్చింది మాత్రం ‘సత్య’తోనే. ఆ సినిమాలో నన్ను ఎంపిక చేసుకున్నందుకు రామ్ గోపాల్ వర్మకు ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పినా తక్కువే. రోజూ ఆయన్ని గుర్తుచేసుకుంటుంటాను. ఆయనతో నేను వరుసగా నాలుగు సినిమాలకు పని చేశాను. మూడు చిత్రాల్లో నటించాను. ఒక దానికి నిర్మాతగా వ్యవహరించాను. ఆ దశే నేను ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడానికి, కొనసాగడానికి కారణమైంది” అని చెప్పారు.

“ఇన్నేళ్ల నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు చూశాను. చిత్ర పరిశ్రమలో కొనసాగడం అంత తేలికైన విషయం కాదు. ఎంతో పోటీని ఎదుర్కోవాలి. మనల్ని చూసి అసూయపడేవారు ఉంటారు. మనతో నవ్వుతూ మాట్లాడుతూనే.. మన వెనక మనల్ని హేళన చేసే వారుంటారు. ఇలాంటి వాళ్లను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాను. తొలినాళ్లలో దిగులుపడ్డాను. నేను నటించిన సినిమాలు అనుకున్న స్థాయిలో అలరించలేకపోతే కోపం వచ్చేది. ఇండస్ట్రీనే ప్రపంచం అనుకొని వచ్చాను. నటన తప్ప మరొకటి తెలియదు. ఏదేమైనా ఇక్కడే ఉండాలని నిర్ణయించుకొని అన్నిటినీ తట్టుకొని నిలబడ్డాను” అని తెలిపారు.



# అతడితో నా అనుబంధానికి పేరు పెట్టలేను: సమంత

ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహించిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు.

“నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేను” అన్నారు.

అభిమానుల గురించి మాట్లాడుతూ.. “ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటుందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయి” అని సమంత తెలిపారు.


# ‘కలియుగమ్-2064’ ట్రైలర్ రిలీజ్

శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధానపాత్రల్లో నటించిని తాజా చిత్రం ‘కలియుగమ్-2064’ . తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రమోద్ సుందర్ దర్శకత్వం వహించగా.. ఆర్.కె. ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కె.ఎస్. రామకృష్ణ నిర్మించారు. మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. 2064లో ఈ సినిమా కథ జరగబోతున్నట్లు తెలుస్తుంది. భవిష్యత్తులో మానవులు ఎలా జీవిస్తారు, ఎలా బతుకుతారు, ఎలా మరణిస్తారు అనే అంశాల చుట్టూ ఈ సినిమా తిరుగుతుంది. ప్రస్తుతం ఆకట్టుకుంటున్న ఈ సినిమా ట్రైలర్ మీరు కూడా చూసేయండి.




# రాజా సాబ్ క్రేజీ అప్‌డేట్ లోడింగ్..

కల్కి చిత్రం తర్వాత ప్రభాస్ నుండి మరే చిత్రం రాలేదు. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా కూడా డార్లింగ్ నటిస్తున్న రాజా సాబ్ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకుంటుంది. అదుగో వస్తుంది, ఇదిగో వస్తుంది అని ఊరిస్తున్నారే తప్ప మూవీకి సంబంధించి అప్‌డేట్ కూడా ఇవ్వడం లేదు. అయితే ప్రభాస్ అభిమానుల సహనానికి పరీక్ష పెడుతూ వచ్చిన మేకర్స్ ఎట్టకేలకి ప్రమోషన్స్ పరంగా ఒక అడుగు ముందుకేసినట్టు తెలుస్తుంది. ఇప్పుడు టీజర్ రెడీ చేసే పనుల్లో బిజీగా ఉన్నారట. తమన్ రీ రికార్డింగ్ మొదలుపెట్టేశాడు. మే నెల మధ్యలో టీజర్ లాంచ్ ఉంటుందని తెలుస్తుంది.



అయితే టీజర్‌తో పాటు రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేస్తారా లేదా అనేది సందేహంగా మారింది. ప్రస్తుతానికి డేట్ లేకుండా వీడియో సిద్ధం చేస్తున్నారని, ప్రభాస్ త్వరగా తన బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేస్తే రిలీజ్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. లేదంటూ కమింగ్ సూన్ అనే వేస్తారు. ప్రభాస్ తిరిగి వచ్చి బ్యాలన్స్ షూట్ కు సంబంధించిన కాల్ షీట్ల క్లారిటీ ఇస్తే అందులో పొందుపరుస్తారని, లేదంటే కమింగ్ సూన్ తప్ప ఇంకేం ఉండదని అంటున్నారు. ముందుగా ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు కానీ, అన్నీ అనుకున్నట్లు జరగకపోవడంతో సినిమాని వాయిదా వేశారు.

అయితే త్వరలో విడుదల కానున్న టీజర్ లో అదిరిపోయే కంటెంట్, విజువల్స్, వింటేజ్ ప్రభాస్ లుక్స్ అన్ని చూపించి ఫ్యాన్స్‌కి మంచి ట్రీట్ ఇవ్వబోతున్నాడట మారుతి. అయితే 2025 ప్రధానమైన డేట్లన్నీ ఒక్కొక్కరుగా బ్లాక్ చేసుకుంటూ పోతుండగా, రాజాసాబ్ ఏ డేట్ లాక్ చేస్తాడా అని మిగతా నిర్మాతలు కూడా అయోమయంలో ఉన్నారు. రాజాసాబ్‌కి పోటీగా దిగితే చిన్న సినిమాలు నష్టపోతాయి. అందుకే ఈ మూవీ రిలీజ్ డేట్ త్వరగా అనౌన్స్ చేస్తే మిగతా నిర్మాతలు వారి సినిమాలని కూడా హ్యాపీగా అనౌన్స్ చేసుకునే అవకాశం ఉంది. మే వరకు వేచి చూస్తే ఏదో ఒక క్లారిటీ అయితే వస్తుంది. రాజా సాబ్ లో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటించారు. సంజయ్ దత్ ఓ ప్రధాన పాత్ర పోషించాడు.

# ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌కు నామినేట్ అయిన ‘క’

టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం అరుదైన ఘనతను అందుకున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ‘క’ ‘దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్’ కు నామినేట్ అయింది. ఉత్తమ చిత్రం విభాగంలో ఈ చిత్రం నామినేట్ అయినట్లు సదరూ సంస్థ ప్రకటించింది. ఢిల్లీ వేదికగా ఈ నెలాఖారున జరుగనున్న వేడుకల్లో విజేతలకు పురస్కారాలు అందించనున్నారు. చిన్న సినిమాగా వచ్చి గతేడాది అక్టోబర్ 31న బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది ‘క’ చిత్రం. కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సుజీత్, సందీప్ ఇద్దరు దర్శకులు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. కిరణ్ అబ్బవరం సొంత బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మించారు. నయన్ సారిక కథానాయికగా నటించింది.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com